

జర్నలిస్టుల కాలనీకి భూమి పూజ

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నాగర్ కర్నూల్ పట్టణంలోని నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల దగ్గర జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో జర్నలిస్టుల కాలనీకి భూమి పూజ నిర్వహించారు. ఏండ్ల తరబడి నిరీక్షిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి నెరవేర్చడానికి వీళ్ళ తరబడి ఎదురుచూస్తూ వచ్చారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కృషితో కొంత భూమిని జర్నలిస్టుల కోసం కేటాయించిన విషయం తెలిసిందే. ఇట్టి భూమిలో జర్నలిస్టులకు ఇల్లు నిర్మించాలన్న తలంపుతో జర్నలిస్టుల కాలనీకి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేత భూమి పూజ నిర్వహించారు. ముందుగా హౌసింగ్ సొసైటీ సభ్యులతో పాటు అందుబాటులో ఉన్న జర్నలిస్టుల చేత పూజలు నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, విలేకరులు సీనియర్ జర్నలిస్టు అబ్దుల్లా హైమదుల్లా ఖాన్, దినకర్ సురేష్, రమేష్ ,విజయ్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 8 ఫిబ్రవరి 2023

బడ్జెట్లో కేటాయింపులో విద్యారంగానికి అన్యాయం

నవతెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023 -2024 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి పూర్తిగా విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్న సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 6.57శాతం నిధులు మాత్రమే కేటాయించిందన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి కేవలం మొత్తం 19093 వేల కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తుచేశారు ఈ నిధులతో విద్యారంగం ఎలా అభివృద్ధి బాటలో ముందుకు వెళుతుందని ప్రశ్నించారు.

ఉపాధ్యాయ బదిలీలు

- బదిలీలు, పదోన్నతులపై ప్రకటన
- నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు
- పారదర్శకంగా అమలు చేస్తే.. 16 వేల మందికి లబ్ది
- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : నాగర్ కర్నూల్ జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి ఎం. శ్రీధర్‌శర్మ



(ఫైల్ ఫోటో)

సీనియార్టీ ప్రాతిపదికన తీసుకొచ్చిన జీవో నెంబరు 317తో జూనియర్లు అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించడానికో లేక ఎమ్మెల్సీ ఎన్నికల సమయం ఎమో ... కాని తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు పదోన్నతులు, బదిలీలను చేపడతామని ప్రకటించింది.దీంతో ఉపాధ్యాయుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఇచ్చిన ప్రకటన పారదర్శకంగా అమలు చేస్తే... ఉమ్మడి జిల్లాలో 16 వేల మందికి లబ్ది చేకూరే అవకాశాలున్నాయి. ముఖ్యంగా జూనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా ఆలస్యం గాకుండా ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బదిలీల ప్రక్రియ చేపట్టాలని యూటీఎఫ్,ఉపాధ్యాయ సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టారు. ఆలస్యమైనా అనుకూలమైన ప్రకటన రావడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసంతృప్తులను బుజ్జగించడానికే బదిలీల ప్రకటన చేశారనే విమర్శలు వస్తున్నాయని నాయకులు తెలిపారు. అయితే నోటిఫికేషన్ వస్తేనే ప్రభుత్వ ప్రకటనలు నమ్ముతామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రాధాన్యత క్రమంగా ముందు ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసిన తర్వాత స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీల బదిలీలను చేపడతారు. అయితే 317 జీవోతో ఉపాధ్యాయులు ఇప్పటికీ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. బదిలీల ప్రక్రియతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా, 72 పాఠశాలల్లోనూ బదిలీ ప్రక్రియ జరగనున్నది. సుమారుగా 8 ఏండ్ల నుంచి బదిలీలు , పదోన్నతల్లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాజా ప్రకటనతో :జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు అనేక మంది బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. భార్య భర్తలు ఇరువురు ఉద్యోగులుగా ఉన్న వారికి ఉపశమనం కల్గుతుందని భావిస్తున్నారు. బదిలీల ప్రక్రియ మొదలైతే... టీచర్ల కొరత తీరుతుంది.బదిలీల ప్రక్రియ మొదలైతే... పాఠశాలల్లో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. పది పరీక్షలు సమీప స్తుండటంతో విద్యార్థులు గందరగోళంలో పడతారు. ముఖ్యంగా బదీలీలు జరిగితే కొత్తగా వచ్చిన ఉపాధ్యా యులకు, విద్యార్థులకు మధ్య అవగాహన ఉండదు. వీరిని అర్థం చేసుకునే లోపే పరీక్షలు వస్తాయన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి బదిలీలు చేపడితే ఆమోద యోగ్యంగా ఉంటుందని పలువురు తెలిపారు.

ఎన్నికలకోసమే : బదిలీలు,పదోన్నతలు కేవలం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధిపొందడానికేనంటూ కొందరు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లతరబడి చేస్తున్న పోరాటాలకు స్పందించని ప్రభుత్వం కేవలం ఎన్నికల సమయంలోనే నిర్ణయం తీసుకోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా ఉపాధ్యాయులను మరోసారి వంచన చేయకుండా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శంగా అమలు చేయాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నిర్ణయం మంచిదే... త్వరగా అమలు చేయాలి

ఆలస్యంగా ప్రకటన చేసినా నిర్ణయాన్ని త్వరగా అమలు చేయాలి. ఎన్నో ఏండ్ల నుంచి సాగుతున్న బదిలీలకు రాజకీయ గ్రహనం పట్టరాదు. తరగతి గదిలో మేధావులను తయారు చేసే... ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

జి.జ్యోతి, ఉపాధ్యాయురాలు, నాగర్‌కర్నూల్

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



ఆలస్యమైనా యిన..బదిలీల ప్రకటన చేయడానికి స్వాగతిస్తున్నాం. ముఖ్యంగ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశాం. ఉపాధ్యాయుల సమస్యలను పరిగణలోకి తీసుకొని చేసిన నిర్ణయం సమం జసమే.అయితే కొందరు చేస్తున్న విమర్శల పట్ల పాలకులు స్పందించాలి. ముఖ్యంగా పారదర్శంగా నిర్ణయాన్ని అమలు చేయాలి.

ఎం శ్రీధర శర్మ,
యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

జేఈఈ మెయిన్స్‌లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పర్శంటైల్ (90పర్శంటైల్) సాధించి జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించి సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఆ విద్యార్థులు అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఏ నిర్వహించే జేఈఈ మెయిన్స్ రెండవ సెషన్ పేపర్ 2 లో కూడా ఇదే విధంగా ప్రతిభ కనబరిచి అత్యుత్తమ పర్శంటైల్ సాధించి జిల్లా ఖ్యాతిని దేశ నలుమూలలో చాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీతాదేవి ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

షోటోకాన్ కరాటే క్లబ్ పోటీల్లో విద్యార్థుల ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో ఈనెల 9వ తేదీ నుంచి 12 వరకు జరిగే మొదటి ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ (సీఎం కేప్)కు కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఎంపికైనట్లు క్లబ్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో జహంగీర్ పాషా ఖాద్రీ శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో క్లబ్ కు చెందిన పది మంది విద్యార్థులు ఆయా విభాగాల్లో పోటీపడుతున్నట్లు తెలిపారు. అండర్-17లో ఉజేఫ్ షరీఫ్ (బ్రౌన్ బెల్టు), అండర్-14లో మహ్మద్ అమాన్ ఖాన్ (బ్రౌన్), ఆది నవీన్ కుమార్ (బ్రౌన్), అండర్-15లో అజయ్ కుమార్ (గ్రీన్), మహ్మద్ బాలే షరీఫ్ (బ్లూ బెల్ట్), మారియ బేగం (వైట్ బెల్ట్), అండర్-13లో సాయి ప్రణీత్ కుమార్ (అరెంజ్ బెల్ట్), షేక్ అర్సలాన్ (ఎల్లో బెల్ట్). అండర్-12 విభాగంలో మహ్మద్ సాబేర్ పాష (బ్లూ బెల్ట్), మహ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ (ఎల్లో బెల్ట్) పాల్గొంటారని తెలిపారు. వీరిలో ఉజేఫ్ షరీఫ్, అమాన్ ఖాన్ కటాస్, కుమితే విభాగాలో పాల్గొంటారని, మిగతా విద్యార్థులు కటాస్ లో పోటీపడుతారని తెలిపారు. జాతీయస్థాయి కరాటే పోటీలకు వెళుతున్న విద్యార్థులను కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ప్రతినిధులు అభినందించారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించాలని అకాంక్షించారు.

గుడ్లనార్వతండాకు చేరుకున్న వంగ లక్ష్మణ్ గౌడ్ పాదయాత్ర

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



బిజినపల్లి మండలం గుడ్లనార్వా గ్రామంలో, గుడ్లనార్వ తండాకు వంగ లక్ష్మణ్ గౌడ్ పాద యాత్ర చేరుకుంది. కార్యక్రమంలో జనసేన నాయ కులతో, జనసైనికులతో కలిసి పాద యాత్రగా గ్రామంలో పర్యటించారు. గ్రామల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ,, కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. గుడ్లనార్వా గ్రామంలో ప్రధాన సమస్యలు తెలంగాణ రాష్ట్రం అవిర్భించిన గత 8 సంవత్సరాల నుంచి ఏ హక్కుల కొసమైతే రాష్ట్రం సాధించుకున్నామో.... ఆ హక్కులు లేకుండా పోయాయి... నీళ్ళు, నిధులు నియమాకలతో సాధించుకున్న మన రాష్ట్రం అభివృద్ధి అనే ముసుగు వేసుకొని తిరుగుతుందన్నారు. యువతకు అందుబాటులో ప్రతి గ్రామంలో 15 నుంచి 20 బెల్ట్ షాపులు పెట్టి యువతను మధ్యంలో ఉంచి వాళ్ళ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులు గోపాస్ కుర్మన్న, హరి నాయక్, సూర్య, వంశీ రెడ్డి, రాజు నాయక్, బోనాస్ శివయ్య, బాలకృష్ణ, తమ్మేడి పవన్, ఆంజనేయులు, మురళి, నరేష్, శంకర్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విధులు ఉత్సాహంగా పనిచేయాలి : ఎస్పీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

క్రింది స్థాయి సిబ్బంది మంచిగా పని చేస్తేనే మన జిల్లాకు మంచి పేరు వస్తుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు బ్లూకొల్ట్ సిబ్బంది పెట్రో కారు సిబ్బంది సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధులకు వచ్చినప్పటి నుండి విధులు అయిపోయేంతవరకు ఉత్సాహంగా పనిచేయాలన్నారు. 100కి కాల్ వచ్చినప్పుడు సరైన సమయానికి సంఘటన స్థలానికి చేరుకోని, సమస్యను పరిష్కరించి మీ యొక్క అధికారికి తెలియపరచాలన్నారు. ప్రతిరోజు మీయొక్క పోలీస్ స్టేషన్ పరిధి నందు గల బీట్ బుక్స్ ని సందర్శించాలి, నేర చరిత్ర గల వారి నివాస స్థలాలను సందర్శించాలి, సీసీ కెమెరాస్ లేని ప్రదేశాలలో ప్రత్యేకంగా నిఘా ఉంచాలి, మద్యం విక్రయించే ప్రదేశాలలోని చుట్టుపక్కలతనిఖీ చేయాలి, బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలి, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి అనుమానాస్పదం అనిపిస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పిలు ఆదినారాయణ, మధు, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎస్ఐలు, బ్లూకోల్ట్ సిబ్బంది పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు

'కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి '

మిడ్జిల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల ప్రజల కోసం తీసుకొచ్చిన కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలాధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ డాక్టర్ మణి ప్రియ డాక్టర్ కృష్ణ కుమార్ వైద్య సిబ్బంది దేవయ్య జంగయ్య ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర పడిపోయిన తెల్ల బంగారం

బాలానగర్ : రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి తీసి అధిక ధరలకు అమ్ము కోవాలని పత్తిని నిలువ చేయ టంతో నేడు 7500 కు ధర పడి పోవడంతో రైతులు లబోదిబో అంటున్నారు. గత సంవత్సరం పత్తి క్వింటాల్కు ధర 12 వేల రూపాయలు ఉండగా ఈ సంవత్సరం జనవరిలో 9000 ఉండే ప్రస్తుతం 7500 పడిపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు .అధిక ధరలకు రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు విత్తనాలు తెచ్చి ఆరు కాలము కష్టం చేసి పండించిన పత్తికి ధర రాకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని కుర్ర తండా గ్రామపంచాయతీ తడాలో హనుమ నాయక్ అనే రైతు ఇంట్లో పత్తి నిలువ పేరుకుపోయింది ఆ తాండాలో దాదాపు రెండు లారీల పత్తి నిలువ ఉందని కొనేవాళ్ళు లేక మార్కెట్లో ధర లేక నిలువ చేసుకొని చేసిన అప్పులు తీర్చలేక ఆందోళన చెందుతున్నట్లు రైతన్నలు తెలిపారు.

కరాటే శిక్షణా తరగతులు ప్రారంభం

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కుమ్మరివాడిలో మంగళవారం 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కరాటే శిక్షణా తరగ తులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ అంతీరామ్ నాయక్ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఆత్మరక్షణ, శారీరక ధృడత్వానికి ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకొని జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాసులు, రాములు, రఘు పాల్గొన్నారు.

8న స్వరణ్ వివాహం

రాజాపూర్ : బాబు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి తనయుడు స్వరన్ బాబు - రోష్ని గార్ల వివాహం ఈనెల 08న వివాహం శంషాబాద్‌లో,12న రిసెప్షన్ జడ్చర్ల పట్టణంలో జరిగే వివాహ మహోత్సవ వేడుకలకు రావాలని తిరుమలా పూర్ గ్రామంలో పట్ల ప్రభాకర్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి తరుపున గ్రామస్తులకు వివాహ పత్రికలను అందించారు. కార్యక్రమం లో ఉమ్మడి మహబూబ్ నగర్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి కట్ట సంతోష్ కుమార్,యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, పార్టీ ప్రెసిడెంట్ పుల్లారెడ్డి, చుక్క మల్లయ్య,డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు పెరుమల్ల నర్సిములు, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నరసింహ మూర్తి,యాదగిరి, నరసింహ చంద్రయ్య, పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి

గండీడ్ : మండల కేంద్రంలో రమాబాయి 125వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.రమాబాయి ఫిబ్రవరి 7 తారీఖు 1898లో జన్మించిందాని, మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాబాయి బాబాసాహెబ్ ను గుర్తించిన అంతగా తన సొంత జాతి ప్రజలు విజయాలకు కారణమైన రమాబాయినను గుర్తించలేదని చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గండీడ్ మండల జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, కస్తూపూర్ మాజీ ఎంపీటీసీ ముశ్రీఫా ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, దళిత శక్తి ప్రోగ్రాం ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు పసుల శ్రీనివాస్, గండీడ్ గ్రామ సర్పంచ్ చంద్రకళనరేష్, శ్రీధర్, జోగు కృష్ణ, భగవంత గౌడ్,కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోడౌన్ వద్ద నిరంతరం భద్రత : కలెక్టర్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఈవీఎం గోదాం దగ్గర పోలీసుల భద్రత నిరంతరం కొనసాగాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల ఈవీఎంలు భద్రపరిచిన గోదాముల తనిఖీ లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈవీఎం గోదాము భద్రతకు నియమించిన సిబ్బంది హాజరు అదేవిధంగా పోలీసు బందోబస్తు తదిత అంశాలను, ఈవీఎం ఆవరణ ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ పార్థసారథి ,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చైతన్య, ఎన్నికల విభాగం జాఫర్ తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఈవీఎం గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.

టౌన్ షిప్ లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సారిక టౌన్ షిప్, పోతుల మడుగు టౌన్ షిప్ ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, లే- అవుట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సారిక టౌన్ షిప్ ను, అదే విధంగా భూత్పూర్ మండలం పోతులమడుగు వద్ద ఉన్న పోతులమడుగు టౌన్ షిప్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రెండు టౌన్ షిప్‌లో ఏర్పాటుచేసిన ఫ్లాట్లు, ఇప్పటివరకు ప్లాట్ల కు నిర్వహించిన వేలం, మిగిలిపోయిన ప్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిపోయిన ప్లాట్లలో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచడమే కాకుండా, టౌన్ షిప్ మొత్తం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మిషన్ భగీరథ పైప్ లైన్ తనిఖీ చేసి ఎక్కడైనా లీకేజీలున్నట్లయితే వాటిని అరికట్టాలన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ ద్వారా ఎప్పటికప్పుడు సారిక టౌన్‌షిప్ నిర్వహణ చేపట్టాల్సిందిగా చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, గృహ నిర్మాణ శాఖ ఈఈ వైద్యం భాస్కర్ ,భూత్పూర్ తహసిల్దార్ చెన్నకిష్టన్న తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

రైతు వేదికకు తాళం

- కూలి డబ్బులు చెల్లించాలని పెట్రోల్ బాటిలతో నిరసన



మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికలను 22 లక్షలు ఖర్చు చేసి నిర్మించిన విషయం అందరికీ తెలిసింది. పనిచేసిన కూలీలు డబ్బులు రాక ఆందోళన చేస్తున్న విషయాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి. మంగళవారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోడూరు గ్రామ రైతు వేదిక కూలీలు తాళాలు వేసి డబ్బులు చెల్లించే వరకు ఇక్కడి నుండి పొమ్మంటూ పెట్రోల్ బాటిలతో నిరసనకు దిగారు. మేస్త్రి కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ ఏడాదికితం ఈ రైతు వేదిక కోసం కూలీల తీసుకువచ్చి నిర్మాణం సకాలంలో చేసి కాంట్రాక్టర్కు అప్ప చెప్పానని తెలిపారు. చేసుకున్న ఒప్పందం ప్రకారం కూలీలకు నాకు డబ్బులు రావలసి ఉందని ఇవ్వమని అడగగా కాంట్రాక్టర్లు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ తప్పించుకొని తిరుగుతున్నారని వార న్నారు. గత్యంతరం లేక మంగళవారం నిరసనకు దిగారు. ప్రభుత్వ అధి కారులైన కాంట్రాక్టర్లు అయిన ఇక్కడికి వచ్చి మాకు రావలసిన డబ్బులు ఇవ్వాలని కోరారు.

' దళితుల పై దాడులను అరికట్టాలి '



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నందిపాడ్ గ్రామం లో ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న మతోన్మాదం. దళితులపైన దాడి చేసిన శివ స్వాములను వెంటనే అరెస్టు చేయాలని మద్దూరు మండల కేంద్రంలో దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిల య్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వాముల ముసుగులో బీజేపీ ఆర్ఎస్ఎస్ దళితులపై చేస్తున్న దాడులను వెంటనే అరికట్టాలన్నారు.నందిపేట గ్రామంలో దళితులపై దాడి చేసిన శివ స్వాములను అరెస్టు చేసి రిమాండ్ తరలించాలన్నారు. దాడులను జిల్లా పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వం అరికట్ట పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. రాష్ట్రంలో స్వాముల పేరుతో ఆర్ఎస్ఎస్,బీజేపీ ముసుగులో దళితుల పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాస్తా రోకో చేస్తున్న దగ్గరకు స్థానిక ఎస్సై వచ్చి త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని హామినివ్వడంతో దళిత ప్రజా సంఘాలు రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు ప్రభు దాసు, మహిళా సంఘర్షణ సమితి జిల్లా కన్వీనర్ ఈశ్వరమ్మ, డీబీఎస్‌యూజిల్లా కార్యదర్శి చిన్నయ్య కేఎన్‌పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి టి. హన్మంత్, జిల్లా ఉపాధ్యక్షులు సదానంద్, భూమిక హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ స్వాతి, భారతి, బాలమణి,నాగమ్మ, మద్దూరు మండల దళిత నాయకులు కాజీ పురం చంద్రప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి శివకుమార్ ,వెంకటప్ప, కోస్గి అంబేద్కర్ సంఘం నాయకులు బాలరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షలు అశోక్, బీఎస్పీ నారాయణపేట ఇంచార్జి నాయకులు పాల్గొన్నారు.



మహాసభలకు తరలిన జర్నలిస్టులు

చిన్నంబావి : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ద్వితీయ మహాసభలకు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జర్నలిస్టులు బయలుదేరారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి జర్నలిస్టులకు డబుల్‌బెడ్రూం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే దళిత జర్నలిస్టులకి దళిత బంధు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. చిన్నంబావి అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అల్లంనారాయణ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143యూనియన్ ముందుండి పోరాడుతు ఁదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, నాజా మండల అధ్యక్షుడు సేవకుల రవి, గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, బాలరాజు, విష్ణు సాగర్, వెంకటేష్, తిరుపతి, వైజి రవికుమార్, శ్యాం కుమార్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానాన్ని వేగవంతం చేయాలి : తాహసీల్దార్



ఆత్మకూరు : పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయంలో (బీఎల్‌ఓ) బూత్ లెవెల్ ఆఫీసర్ల సమా వేశం తాహసీల్దార్ సింధుజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీ ఎల ఓలకు తగు సూచనలు చేశారు. ఓటం కార్డు కు ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, విజయభాస్కర్‌రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ రమేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు చెన్నయ్య ,రామకృష్ణ , అశ్విని కుమార్, తబ్బుం మోసిన, యాదమ్మ, మండల బీఎల్వోలు, తాహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





నవ తెలంగాణ - కొత్తకోట

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం పాలెం, రాయినిపేట గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముందుగా పాలెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు-మనబడి' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులు, కిచెన్‌షెడ్లు, తాగునీటి నల్లాలు, డ్యూయల్ డెస్క్ బెంచీలను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌లు ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తాగునీటి నల్లాలను, తరగతి గదిలోని డ్యూయల్ డెస్క్ బెంచీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్కార్ బడులకు సరికొత్త కళ వచ్చిందని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు విధిగా పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన బోధన లభిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యవంతమైన విద్య అందించేందుకు ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. అనంతరం మండలం లోని రాయినిపేట గ్రామంలో రూ. 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. జమ్ములమ్మ దేవాలయం దగ్గర కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్, జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, నాయకులు బాల నారాయన, అయ్యన్న, సుభాష్, మైబు, మోహన్ కుమార్ , హలీం తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ఆత్మకూర్ : గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు రాష్ట్ర మొత్తం దాదాపు 50 వేల మందిని వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెల 5వ తేదీలలోపు జీతాలు అందేవిధంగా చర్యలు తీసుకో వాల న్నారు. రాష్ట్రంలో నవంబర్, డిసెంబర్, జనవరి నెల జీతాలు పెండింగ్లో ఉన్నాయని నేటికీ చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల బాగు కోసం ప్రభుత్వం కార్మిక శాఖకు రూ. 542 కోట్ల కేటాయించడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో బాలయ్య ,లక్ష్మీ, ఎస్ బాలయ్య ,రఘుమూర్తి, సరోజ ,లక్ష్మణ్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేత



పెబ్బేర్ : ఆసరా పింఛన్ లబ్దిదారులకు నూతన పెన్షన్ల ప్రొసీడింగ్స్ అందించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ తెలిపారు. మంగళవారం పురపాలక కార్యాలయంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొప్ప పథకం ఆసరా పింఛన్లు అని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి,మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, రామకృష్ణ, మేనేజర్ గణేష్ బాబు, పట్టణ సీనియర్ నాయకులు వెంకటరమణ, జయసింహ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన




చిన్నంబాయి : మండలంలోని కొప్పునూరు గ్రామ రైతువేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఫామ్ ఆయిల్ పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ పంట సాగు చేయడానికి అనువైన నేలలు వాతావరణం, ఉష్ణోగ్రత , నీటి సదుపాయం , మొక్కల రకాలు , చీడ పీడలు , నివారణ పద్ధతులు, ఎరువుల యాజమాన్యం , ఆయిల్ ప్రాసెసింగ్ ,సబ్సిడీ వివరాలు హార్టికల్చర్ అధికారి కృష్ణయ్య ,ఏ ఈ ఓ యుగంధర్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నంది కౌసల్య రాజేశ్వర్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆనంద్, రైతుబంధు సమితి అధ్యక్షుడు హుస్సేన్‌రెడ్డి రైతులు శ్రీనివాస్ రెడ్డి , పుల్లారెడ్డి ,కురుమూర్తి, చిన్న స్వాములు, కంది పెద్ద మద్దిలేటి, రాజు, ప్రి యూనిక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం మంగళవారం కొనసాగించారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలో 3000 వరకు పరీక్షలు నిర్వహించి వారిలో 500 వరకు అద్దాలు అందజేసినట్లు తెలిపారు. సరైన అద్దల కొరకు ఆర్డర్ పంపినవి 410 అని , అలాగే 50 మందికి కంటి ఆపరేషన్లు అవసరమనీ గుర్తించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆరోగ్య సూపర్‌వైజర్ సామ్రాజ్యలక్ష్మి ,వైద్యులు శివలీల, డీఓ అమృత, ఏఎన్ఎం లు రాజమణి, ఇందిరా, ఆర్పీలు అంజమ్మ ఆశ వర్కర్లు శోభ, నిర్మల,ఈశ్వరమ్మ , రేణుక, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూరు : మండలంలోని జూరాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను వ్యక్తపరుస్తూ పలువురుని ఆహ్లాదకరంగా ఉత్తేజపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ పాటలకు నృత్యాలు చేసి అలరించారు. కార్యక మంలో పాఠశాల చైర్మన్ మద్దిలేటి ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను విస్మరించిన ప్రభుత్వం

వనపర్తి : విశ్వబ్రాహ్మణుల తెలంగాణ ప్రభుత్వం మరచి పోయిందని వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు పరమేశ్వర ఆచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం వీరన్న కానుంచి మొదలుకొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వరకు ఎంతోమంది త్యాగాలు చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు లెక్కలు చెప్పిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్నది విశ్వబ్రాహ్మణులకు చెందిన కాసోజు శ్రీకాంత్ ఆచారి అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో రూ.250 కోట్లు విశ్వబ్రాహ్మణులకి ప్రకటించి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. సోమవారం ప్రకటించిన బడ్జెట్ లో కనీసం విశ్వబ్రాహ్మణ జాతి పేరు లేకుండా బడ్జెట్ ప్రకటించడం విశ్వబ్రాహ్మణులను ధిక్కరించేవిధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వ విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేయాలన్నారు.

బడ్జెట్‌లో రుణమాఫీ నిధులు పెంచాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాల్ రెడ్డి, పరమేశ్వరచారి



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు నిధులు పెంచాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు డీ బాల్ రెడ్డి, పరమేశ్వరచారి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బడ్జెట్ పై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి మాట్లాడారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ వ్యయ వాల్యూమ్ -2లో వ్యవసాయానికి రూ.20,890 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఆర్థిక మంత్రి చెప్పిన పద్దు పరిశీలిస్తే అందులో రైతుల రుణ మాఫీకి రూ.6,385 కోట్లు కేటాయించారన్నారు. లక్ష రూపాయలలోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చారని, కానీ ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావన్నారు. ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారన్నారు. ఏకకాలంలో రుణమాఫీకి నిధులు పెంచాలన్నారు. రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతుబీమాకు రూ.1,589 కోట్లు కేటాయించారన్నారు. ఈ 3 పద్దుల మొత్తం రూ. 23,049 కోట్లకు చేరుకుందని, ఇక మిగిలింది. రూ.3,332 కోట్లు మాత్రమేనన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 171.20 లక్షల కాగా, వాస్తవంగా సాగైంది 194.86 లక్షల ఎకరాలు కాగా ఇందులో 82 శాతం సన్నచిన్నకారు రైతులున్నారని తెలిపారు. రైతు బంధు, రైతుబీమా మినహాయిస్తే మిగిలిన అంశాలకు కేటాయింపులు చేయలేదన్నారు. రైతు బీమాను 18-59 నుంచి 18-70 సంవత్సరాలకు వరకు పెంచాలని రైతు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. కల్తీ, నాణ్యతలేని విత్తనాలతో ఏటా 4, 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతి ంటున్నాయన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలన్నారు. ఈ పరిస్థితుల దృష్టా వ్యవసాయ బడ్జెట్‌ను రెట్టింపు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



ఆత్మకూర్ : వీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను మంగళవారం ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా బీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగ న్నాథ రెడ్డి మాట్లా డుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో రూ. 20 లక్షలతో ఐదు వేల ఆల్ ఇన్ వన్ స్టడీల్ మెటీరియల్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,బీ రాజేంద్రప్రసాద్ , మద్దిలేటి , నసీర్ అహ్మద్, శివ లీల, విజయభాస్కర్ రెడ్డి ,సిరాజ్, వెంకటయ్య ,విజయలక్ష్మి, చంద్రకళ,వెంకటేష్ , పాషా తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



వనపర్తి : మిత్ర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగాంజనేయులు వైద్య సేవలందించారు. ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ సౌజన్యంతో చేపట్టిన ఈ శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నిద్రర కంటి ఆస్పత్రి వైద్య బృందం, మేనేజ్మెంట్ రాజ్ కుమార్, వెంకటేష్, కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, అసోసియేషన్అధ్యక్షుడు చీర్లగోవర్ధన్, సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి



పెబ్బేరు : రమాబాయి అంబేద్కర్ 126వ జయ ంతిని పెబ్బేరు పుర పాలక కేంద్రంలో ఘ నంగా నిర్వహి ంచా రు. మంగ ళ వారం సుభాష్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి సామాజికవేత్త రెండో వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ పూలమాలవేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు వెంకటన్నగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ. 50వేల విరాళం

కొత్తకోట : కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఆ గ్రామ అడ్వొకెట్ మునగారి కృష్ణ రూ. 50వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మాట్లాడుతూ శివాజీ యూత్ కమిటీ విజ్ఞప్తి మేరకు.. విరాళం అందజేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, మంచి కార్యక్రమాలకి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ కమిటీ సభ్యులు మునగారి కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జూనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ , ఎమ్మార్పీఎస్ నాయకులు



చిన్నంబావి : మండల తాహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వరుణ్ కుమార్ ను సస్పెండ్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీఎస్పీ నాయకులు బొల్లి కుర్మయ్య , ఎమ్మార్పీఎస్ నాయకులు దేవని రమేష్ డిమాండ్ చేశారు. మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొప్పునూరు గ్రామానికి చెందిన తగరం. కుర్మయ్య ప్రతిరోజు ప్రజల సమస్యలపై తాహసీల్దార్ కార్యాలయానికి వెళ్తూ ఉంటారని, సోమవారం సాయంత్రం4:00 గంటల సమ యంలో తాహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ రా ములు, జూనియర్ అసిస్టెంట్ వరుణ్ కుమార్ ఇద్ద రూ కార్యాలయంలో గొడవ పడుతున్న సందర్భంలో అక్కడే ఉన్న తగరం కురుమయ్యను అకారణంగా నీవు ఆఫీసుకు ఎందుకు వచ్చావు నిన్ను రావద్దని చెప్పాను కదా మళ్లీ మళ్లీ వస్తే బాగుండదు అంటూ జూనియర్ అసిస్టెంట్ వరుణ్ కుమార్ దూషించారని అన్నారు. అంతటితో ఆగకుండా కురుమయ్య సెల్ ఫోన్‌ని గుంజుకొని పగలగొట్టాడు. ఈ విషయం తెలుసుకున్న బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఉదయం11 గంటల సమయంలో తాహసీల్దార్‌తో మాట్లాడాలని వెళ్తే.. అక్కడే కార్యాలయంలో ఉన్న జూనియర్ అసిస్టెంట్‌ను సార్ మీరు ఎందుకు సెల్ ఫోన్ పగలగొట్టారు అని అడుగగా మీరెవరు నన్ను అడిగేది, ఎవరికి చెప్పుకు ంటారో చెప్పుకోండి అని మమ్మల్ని దుర్భాషలాడుతూ బీఎస్పీ నాయకులు బండారు వెంకటేష్‌పై దాడి చేసి గాయపర్చారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతటితో ఆగకుండా తన చాం బర్‌లో ఉన్న తాహసీల్దారుపై దాడికి యత్నించారని పేర్కొన్నారు. కుల అహం కారంతో ప్రవర్తించిన జూనియర్ అసిస్టెంట్ ని తక్షణమే సస్పెండ్ చేసి చట్ట ప్రకారంగా ఆయనపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై తాహసీల్దార్ , స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని , లేనిపక్షంలో ఉద్యమాలను తీవ్రం చేస్తామని హెచ్చ రించారు. భోజన సమర్ప పట్టి కొల్లాపూర్ నాయ కులు బూర్గుల మునిస్వామి , బీఎస్పీ మండల అధ్య క్షుడు దేవని రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్డే మాన్ బిచ్చన్న, బాలు, విధాత, రవివర్మ, కృష్ణ, నారాయణ, బాలకృష్ణ, స్వామి, రవి, కుర్మన్న, బక్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రగతి కాంగ్రెస్‌కే సాధ్యం : కాంగ్రెస్ నాయకులు



ఆత్మకురు : దేశ ప్రగతి కాంగ్రెస్‌కే సాధ్యం అని పలువురు కాంగ్రెస్ నాయకులు అ భిప్రాయపడ్డారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిదిలోని ఖానాపురంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ వార్డులు తిరుగుతూ ప్రజలను కలుస్తూ కార్యక్రమాలను వివరించారు. రాజీవ్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ గత 137 ఏళ్లుగా భారతదేశ ప్రగతికి కాంగ్రెస్ కుటుంబం అంకితమైందని అన్నారు. ఇంటింటికీ ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని, సందేశాన్ని తీసుకువెళ్లడానికి హాత్ సే హాత్ జోడో అభియాన్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత పాలన కొనసాగిస్తుందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిందని విమర్శించారు. దళితులకు మూడెకరాల పంపిణీ భూమి ఇస్తా అని ఇవ్వలేదని, డబుల్ బెడ్రూంల ఊసలేదని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కే .ప్రశాంత్ కుమార్‌రెడ్డి ,వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్ ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు , పోలీస్ చంద్రశేఖర్, మొగిలి గంగాధర్ గౌడ్ , మొబైల్ ఖాజా, చాంద్ పాషా, రవీందర్, భగవంతు , రహమతుల్లా, లక్ష్మయ్య, దావీదు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బంగారు పతకం



చిన్నంబావి : మండలంలోని వెలగొండ గ్రామానికి చెందిన తమ్మళ్ళ ప్రశాంతి మురళీ మోహన్ దంపతుల కుమార్తె ఆశ్రిత పెయింటింగ్ కాంపిటీషన్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. వెలగొండ గ్రామానికి చెందిన ఆశ్రిత తల్లిదండ్రులు వనపర్తి పట్టణంలో నివాసముంటున్నారు. వారి కుమార్తె ఆశ్రీత స్థానికంగా ఉన్న చాణక్య హైస్కూల్ లో 4వ తరగతి చదువుతుంది. సదరు స్కూల్లో ఎడ్లెట్ పబ్లికేషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కలరింగ్ కాంపిటీషన్ 2022-23 పెయింటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. దీంతో బంగారు పతకాన్ని ఆ పాఠశాల ప్రిన్సి పాల్ సోమవారం అమ్మాయికి అందించారు. విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రత్యేక ప్రతిభ ను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఆయా రంగాలలో వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ సూచి ంచారు. విద్యార్థి బంగారు పతకం సాధించడం పట్ల పాఠ శాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 8 ఫిబ్రవరి 2023



మెరుగైన వైద్య సేవలిందించడం కోసమే పల్లె ధావాఖానాలు..

- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవ తెలంగాణ -వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పల్లె దావఖానాలను నిర్మిస్తుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొట్రలో రూ 20 లక్షలతో నూతనంగా నిర్వహించనున్న పల్లె దవఖాన నిర్మాణానికి, అలాగే రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి , మండల పరిధిలోని నాగురావ్‌పల్లి తాండలో రూ 5 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్‌కృషిచేస్తున్నారని అన్నారు. విడతల వారీగా గ్రామాల్లో ఉన్న సమ స్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు ఎంపీటీసీ రాములు, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీడీవో మోహన్‌లాల్, ఎంపీవో సునీత, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, నాయకులు బాల్‌లక్ష్మయ్య, రవిగౌడ్, గోపాల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన కొమ్ము పెద్ద లింగయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న తెలకపల్లి ఎంపీపీ కొమ్ముమధు, ఎంపీటీసీ రెడ్డ పాకుల రమేష్ వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకుతెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఆనంద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పశు పునరుత్పత్తి వైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -పెంట్లవెల్లి

మండల పరిధిలో కొండూరులో మంగళవారం పశు పునరుత్పత్తి వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జీవీ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ఆవులకు, గేదెలకు, గొర్రెలకు, మేకలకు వైద్యంచేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పశువులకు, గొర్రెలకు, మేకలకు, గేదెలకు సకాలంలో టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు ఎలాంటి సమస్యలున్న వైద్యులు అందుబాటులో ఉండి వైద్యం చేస్తారని వారు తెలిపారు. పశుసంపద పాల ఉత్పత్తి పెంపొందించడంకోసం రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండూరు ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రావు, కొల్లాపూర్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడీ డాక్టర్ ఆదిత్యవర్మ, మండల పశువైద్య అధికారి డాక్టర్ ఎం. యాదగిరి, జీవీవో, శివప్రసాద్, ఓఎస్ వెంకటేష్, ఓఎస్, శివరాంనాయక్, వెంకటస్వామి, గోపాలమిత్ర శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గువ్వలకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

వీఆర్ఏల పేస్కేల్ జీవో గురించి అసెంబ్లీలో ప్రసవించాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు వినతిపత్రం అందజేసినట్లు డివిజన్ వీఆర్ఏ జేఏసీ చైర్మన్ పరమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పేస్కేల్ జీవో గురించి వివిధ పోరాటాలు చేశామని గుర్తుచేస్తూ తమ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాల్సిందిగా ఎమ్మెల్యేను కలిశామని, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తమ సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతానని హామీచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో- చైర్మన్ శోభారాణి, వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిసాజిత్, ప్రచార కార్యదర్శి రాంగోపాల్, శాంతయ్య, కోశాధికారి నిరంజన్, రాములు, చిట్టయ్య, నిరంజన్, తవిటి ఆంజనేయులు, వెంకటేష్, హనుమంతు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

నవ తెలంగాణ -కందనూరు

ఈ నెల11న హైదరాబాద్‌లో జరగనున్న ప్రపంచశాంతి సంఘీభావం సంఘ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త ప్రధానకార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యదర్శి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు గుండా మల్లేష్, ఆఫీస్ బేరర్స్, వహీద్‌ఖాన్, మద్దిలేటి శేఖర్, అడ్వకేట్ వనపట్ల సుబ్బయ్యతో కలిసి మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. రేపు హైదరాబాద్లో జరిగే రాష్ట్ర మూడో మహాసభల్లో వీటిపై చర్చించి అలాగే మార్చిలో చండీగఢ్లో జరగనున్న జాతీయ మహాసభల్లో వివిధ దేశాల శాంతి దూతల నడుమ శాంతి ఉద్యమకారులందరూ సమావేశం కానున్నారని ఆయన తెలిపారు.

బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి



మండలం పరిధిలోని చిన్న కొత్తపల్లిలో ఆదివారం విద్యుత్ షాక్ సర్క్యూట్ వచ్చి పేద రజకుడు తిప్పరాజు చంద్రమౌళి, రేకుల ఇల్లు దగ్ధమైన సమాచారం అందిన వెంటనే తెలంగాణ రజక వృత్తిదారుల సం ఘం జిల్లా అధ్యక్షుడు పెద్దాపురం షాలీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇంద్రగంటి బాల స్వామి, మండల అధ్యక్షుడు ఇంద్రకంటి అలీఅక్బర్, మండల నాయకులు వెళ్లి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ప్రభుత్వం సబ్సిడీలు ఇచ్చిన విద్యుత్ వైరు క్వాలిటీ లేకపోవడంతో షార్ట్ సర్క్యూట్ జరిగిందని ఆయన అన్నారు. కులవృత్తిని నమ్ముకుని ఇస్త్రీ చేసుకుంటూ కూలి పనులతో జీవనం గడుపుతున్న పేదలకు ఇంట్లో ఉన్న ధాన్యం, దుస్తులు, రిఫ్రిజిరేటర్ తదితర సామాన్లకి మంటలు ఎగిసిపడి ఇల్లు మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. ఈ మంటల్లో నిల్వ ఉంచుకున్న నిత్యవసర సామాగ్రి, ధాన్యం, దుస్తులు, ఇతర నగలు డబ్బులు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం రూ. 5 లక్షలు ఎగ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ- తాడూరు



మండలంలోని ఐతోల్‌లో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని డీఎంఅండ్ హెచ్‌వో, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీమతి భాగ్య లక్ష్మి తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. కంటి సమస్యలను గుర్తించి పరీక్షలు చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగామోహన్, క్యాంప్ మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ ఇస్మాయిల్, డాక్టర్ శంకర్, సూపర్వైజర్ రాజేశ్వరీ, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, దాసు, ఏఎన్ఎంలు రాజేశ్వరి, హైమవతి, కళావతి, ప్రతిభ, పారిజాత, శారద, రాకేష్, శ్రావణ్, సంధ్య, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత చదువులు చదువుకోవాలని అంధత్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ ఇట్రాడ్ సంస్థచే నడపబడుతున్న సోచ్ అందుల అనాథల పునరావాసకేంద్రం వారిచే అంద అనాథలచే మెడిటేషన్ అలాగే ఇన్స్‌ప్రేషన్ మ్యూజిక్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు విద్యపై తల్లిదండ్రులపై ఉండాల్సిన బాధ్యతను వారు పాటల రూపంలో అలాగే కథల రూపంలో విద్యార్థులకు గంటసేపు వివరించారు. విద్యార్థులు ఎలా చదవాలి, విద్య లక్ష్యాలను ఎలా సాధించాలనే పాటల రూపంలో వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంధులైన వారు ఎంతో ప్రతిభను ప్రదర్శించారని విద్యార్థులు వారిని ఒక రోల్ మోడల్‌గా తీసుకోవాలన్నారు. ఈ సంస్థకు తమ విద్యార్థులు ఉపాధ్యాయులు తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్రాడ్ సంస్థక ఫౌండర్ మధుకర్‌రెడ్డి, పద్మారెడ్డి, శారద, వెంకటేష్, అభిషేక్, నాగరాజ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/కందనూలు

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగా ణా రాష్ట్ర ప్రభుత్వమని రాష్ట్ర ఆబ్కారీ, క్రీడలు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ -143 ద్వితీయ వార్షికోత్సవ మహాసభ మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లాలోని రూబీగార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా రాష్ట్ర మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 7వేల అక్రిడేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు తెలంగాణా రాష్ట్రంలో 20వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యం కల్పించామన్నారు. తెలంగాణా ఉద్యమంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగు లు, విద్యార్థులు, కవులు కళాకారులతోపాటు పత్రిక ప్రతినిధులు ఏకమై కొట్లాడి తెలం గాణ సాధించడం జరిగిందన్నారు. తెలంగాణా ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించినందున నేడు రాష్ట ముఖ్యమంత్రి ప్రెస్ అకాడమీ కి రూ.42 కోట్ల సంక్షేమ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నిధుల ద్వారా వచ్చే వడ్డీతో ఎవరైనా జర్నలిస్ట్ మరణిస్తే భార్యకు ఆర్థిక సహాయం, పెన్షన్, పిల్లల చదువుకు స్కాలర్ షిప్ ఇస్తున్న ఘనత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాని దన్నారు. 90 శాతం జర్నలిస్టులు మధ్యతరగతి వారై ఆర్థిక స్తోమత లేకుండా ఇబ్బందులు పడతారని అందువల్ల వారికి ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని నియో జక వర్గాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవిధంగా కార్యాచరణ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఏ పార్టీకి ఏ పక్షానికి మద్దతు ఇవ్వదని కానీ తెలంగాణా రాష్ట్ర అస్తిత్వంకోసం 2001లో జర్నలిస్ట్ యూనియన్ ఫోరమ్ ఏర్పడి తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యోగులు, రాజకీయ నాయకులు, విద్యార్థులను అలై బలై చేసిఏకం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 తెలంగాణా యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ 143గా ఏర్పడిందన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టులు జారోన బారిన పడిన వాళ్లకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసిందన్నారు. వివిధ కారణాలతో మరణించిన 475 మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆక్సిడెంట్‌లో గాయపడిన 150 జర్నలిస్టులకు రూ. 50వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో చెప్పినట్లుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంత పవిత్రమైనదో పత్రిక విలేకరి వృత్తిసైతం అంతే ప్రాధాన్యత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. విలేకరి ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు తన కుటుంబ సమస్యను కాకుండా సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస మాజనిర్మాణానికి తన వంతు కర్తవ్యం నిర్వరిస్తాడాని కొనియాడారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు మాట్లాడుతూ.. సమాజశ్రేయస్సుకోసం అహర్నిశలు కృషిచేస్తున్న మీడియా ప్రతినిధులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు వ్యక్తిగతంగా తన వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియజకవర్గంలోని మీడియా ప్రతిని ధులకు డబుల్ బెడ్రూమ్ ఇచ్చేందుకు ఉత్తర్వు కాపీని సిద్ధం చేసినట్లు తెలిపారు. మిడియా ప్రతినిధులు నిజాన్ని నిర్భయంగా రాయాలి కానీ తప్పుడు వార్తలు రాయవద్దని సూచించారు. కల్వకుర్తి శాసన సభ్యులు జి. జైపాల్ యాదవ్ మా ట్లాడుతూ జర్నలిస్టులకు జీత భత్యాలు రావని అయినప్పటికీ నిత్యం ప్రజల పక్షాన నిలబడి సమాజంలోని అన్యాయాన్ని వెలికితీసి సమాజ శ్రేయస్సుకోసం పాటుపడతారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ తమపాటలతో సభకువిచ్చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టులను ఉర్రుతలుగించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌శాంతాకుమారి మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రతినిత్యం ఉరుకుపరుగుల జీవితంతో సమాజంలోని చెడును బయటకు చూపించి సమాజ శ్రేయస్సుకోసం అహర్నిశలు కృషిచేస్తారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ప్రెస్ అకాడమీ సెక్రెటరీ మారుతి సాగర్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘు నందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కల్పనభాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూర్మయ్య, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా, సంఘం నాయకులు యోగి, వెంకటయ్య, ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ప్రతిని ధులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ- బిజినేపల్లి



మండలంలో ఈ నెల 14న హైదరాబాద్లో జరిగే మహాధర్నా గోడపత్రికను జిల్లా కన్వీనర్ మలిశెట్టి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్స రాలవుతున్న కార్మిక లోకానికి ఒరిగిందేమీ లేదని, కోటి 50 లక్షల మంది కార్మికులకు లబ్ది చేకూర్చే కనీస వేతనాలను ఈ రోజు వరకు పెంచలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీసవేతనాలు పెంచాలని ఉన్న, తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఒక్కసారి కూడా కనీసవేతనాల జీవోను సవరించలేదన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో సీఎం కేసీఆర్ కార్మికలోకానికి ఎన్నెన్నో హామీలు ఇచ్చారన్నారు. వెంటనే నిజాం షుగర్‌తోపాటు కమలాపురంతో సహా అన్ని పరిశ్రమలను తెరిపిస్తామని, కాం ట్రాక్ట్ కార్మికులను అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని, ప్రగల్భాలు పలికి ఎన్నెన్నో హామీలు ఇచ్చి గెలిచాక మర్చిపోయారని గుర్తుచేశారు. కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు కొండయ్య, మల్లేష్, సంగప్ప, కృష్ణయ్య, ప్రవీణ్, ఆంజనేయులు, అఫ్జల్, ఉపేందర్, నర్సింహ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులేవీ ?

నవ తెలంగాణ -కందనూలు

సోమవారం శాసనసభలో ఆర్థికశాఖ మంత్రిహరీష్‌రావు 2023 - 24 ఆర్థిక సంవత్సరానికిగాను రెండులక్షల 90వేల 396కోట్లతో ప్రవేశ పెట్టిన భారీ బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిం చకపోవడం బా ధాకరమని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కుంభం రామకృష్ణ గౌడ్ ఆవే దన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన నిరుద్యోగ జేఏసీ జిల్లా నాయ కుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2018 ఎన్నికల బీఆర్ఎస్ మేని ఫెస్టోలో 30ఏళ్లలోపు ప్రతి నిరుద్యోగికి నెలకు 3016 ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతిహామీ బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. నిరుద్యోగులపై బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఎనిమిది సంవత్సరాల నుంచి నిరుద్యోగులను ముప్పు తిప్పలు పెట్టి , ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేసి, ఎన్నికల సమయంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగుల మన్ననలను పొందాలని బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు వచ్చే ఎన్నికలలో నిరుద్యోగులందరం ఏకమై బీఆర్ఎస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతామని నిరుద్యోగ జేఏసీ జిల్లా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త సంజయ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కో-శాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, శ్రీను, శివ, కరుణాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: తెలంగాణ శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం జరిగిం దని డీవైఎఫ్ఐ రాష్ట్ర సభ్యుడు వర్థం సైదులు, అధ్యక్షుడు మహేష్ అన్నారు. పట్టణంలోని వీఎల్ఆర్ఎం ఐటీఐ కళాశాల ఎదుట తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్థం సైదులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి పొందేవరకు నిరుద్యోగ భృతిఇస్తామని హామీనిచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీహామీ అమలుకు నోచుకోలేదన్నారు. గత బడ్జెట్‌లో నిధు లు కేటాయింపులకే పరిమితమై ఖర్చు చేయలేదని నేడు ప్రకటించిన బడ్జెట్లో పూర్తిగా నిధులు కేటాయించకుండా యువతని మరోసారి మోసం చేసింద న్నారు. విద్యా, వైద్యారంగాలకు నామమాత్రపు నిధులు కేటాయిం చారన్నా రు. ఈ కార్యక్రమంలో అనిల్‌యాదవ్, రవి, సురేష్, నికేతన్, రవికుమార్, సురేష్, మనోజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాల పత్రికల పంపిణీ



నవతెలంగాణ - తెలకపల్లి

నిరుపేద కుటుంబాలకు ఎంజే ఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవలు హర్షణీయమైనవని లక్నరం సర్పంచ్‌సాయి పల్లవి, తెలకపల్లి ఎంపీటీసీలు లక్ష్మమ్మ, విజయలక్ష్మిలు అన్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించే 220సామూహిక వివాహల ఆహ్వాన పత్రికలను మంగళవారం మండల పరిధిలోని లక్నరం తదితర గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి నిరుపేదల కుటుంబాలకు పెద్దన్నగా ఉంటూ వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను అందిస్తూ అన్నిరకాల వసతులు ఏర్పరిచి సామూహిక వివాహాలను చేయడం ఎంతో ఆనందించదగిన విషయమన్నారు. ప్రతిఒక్కరూ సామూహిక వివాహాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఉషన్న, పార్టీ నాయకులు బాలు, చన్న నరసింహ, ఉపసర్పంచ్లు, వార్డుసభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడూర్: ఈ నెల 12న ఎంజీఆర్ టెస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక వివాహాలకు మండలవ్యాప్తంగా పెద్దసంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాలని వీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ అన్నారు. మండల ప్రజలకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వానపత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు గడ్డం మాసన్న, చింత సత్తి, ఎర్రోళ్ల మహేందర్, కాశీవిశ్వనాథ్, అనుపటి శ్రీను, యారా ప్రసాద్, భరత్ ప్రజలను ఆహ్వానించార.

విద్యార్థులకు నోట్‌బుక్స్‌ల పంపిణీ

నవ తెలంగాణ- కందనూలు

వాసవీ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకారపు ఓంకార్ జన్మదిన పురస్కరించుకొని శ్రీపురం సీపీఎస్ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ పూర్వ అధ్యక్షులు గం ధం ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి ఉపాధ్యాయులకు ఊరికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షు డు చిగుళ్లపల్లిరమణకుమార్, కో-శాధికారి పోల రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి: సీఐటీయూ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలో నివాసముంటున్న నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలమున్న పేదలకు రూ. 5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో సీపీఎం పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్లస్థలాలు, ఇండ్ల స్థలాలు ఉన్నవారికీ ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టి అనంతరం ఆర్డీవో పాండునాయక్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్ మాట్లాడుతూ.. అచ్చంపేట పట్టణంలోని నిరుపేదలు ఇండ్లస్థలాలు, ఆర్థిక సహాయం అందించాలని 350మంది దరఖాస్తులు పెట్టుకున్నారని క్షేత్రస్థాయిలో దరఖాస్తులను విచారణ చేసి తక్షణమే వారికి న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవో పాండునాయక్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణంచేసి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపనం చేయడం సరైనది కాదని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు తిరుపతమ్మ, సూర్య కళ, రాజు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట వాసికి డాక్టరేట్ పట్టా

- హర్షం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు గ్రామస్తులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట



తిమ్మాజీపేట మండలానికి చెందిన పకీర విష్ణుకు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్‌రేట్ వరించింది. దీంతో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ పథకాలు అమలు అనే అంశంపై ఐదుసంవత్సరాలుగా పరిశోధనలుచేసి యూనివర్సిటీకి సమర్పిం చారు. దీంతో వారు డాక్టర్ రేటు పట్టా అందించారు. విష్ణుగతంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి (ఎంపీ సైకాలజీ)అలాగే ఎంఈడీ ఇన్ ఎడ్యుకేషన్ పట్టాలు కూడా గతంలో అందుకున్నాడు. అంతేకాకుండా తెలంగాణ సైకాలజీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగాను తెలంగాణ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీలలో విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కౌన్సిల్ గాను సేవలందించి ప్రశంసలు పొందారు.

నేటి నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

నేటి నుంచి 9 వరకు హాత్‌సే హాత్‌జోడో యాత్ర మండలంలో నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుధవారం తిర్నాంపల్లి, మారేడుమాన్‌దిన్నే, 9న యాపట్ల, కొత్తయాపట్ల గ్రామాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంటింటికీ తిరిగి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జరిగిన జోడో యాత్రను గురించి, ప్రతి కార్యకర్త వివరించాలని ఆయన కోరారు. అదేవిధంగా సోషల్ మీడియా మరియు ప్రింట్‌మిడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమానత్వం షార్ట్ ఫిలిం ప్రారంభం



నవతెలంగాణ- తెలకపల్లి

మండలంలో అని విమల్ కేర్ వెల్ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం సమానత్వం షార్ట్ ఫిలిం ప్రారంభించినట్లు నిర్వాహకులు డాక్టర్ వైవి చలం తెలిపారు. ఇందులో నటీనటులు పద్మాలయ ఆచార్య, గడ్డంమల్లికార్జున్ కథ మాటలు దర్శకత్వం యాదవల్లినాగరాజు, రమేష్, అశోకు, కృష్ణయ్య, రమేష్‌నాయక్ నటించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం మల్లికార్జున్, టీచర్ పర్వతాలు, ఉపసర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ నారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఎం బాలగౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాండాలలో ఎక్సైజ్ ఆకస్మిక అధికారుల దాడులు



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడుమాన్ దిన్నే తాండాలలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మిక దాడులు మంగళవారం నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ.. మండల పరిధిలోని చంద్రబండతండాలో ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించగా అక్రమంగా దాచిఉంచిన 150 కేజీల నల్లబెల్లాన్ని స్వాధీనం పరుచుకొని, ఎనిమిది వందలలీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసంచేసినట్లు సీఐ తెలిపారు. నాటుసారాకు అవసరమ య్యే సామాగ్రిని గాని, నాటు సారాను తయారుచేసి అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్న గర్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై రిజ, పీసీ చిన్నయ్యగౌడ్, ఎక్సైజ్ సిబ్బంది దస్తగిరి, పద్మమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండల కేంద్రంలో కేవీపీఎస్ 2023 డైరీ స్థానిక సీఐ రామకృష్ణ, ఎస్సై కురుమూర్తి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరుశరాములు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవీపీఎస్ డైరీలో సామాజిక మేధావుల జీవిత చరిత్ర, చట్టాలపై అవగాహన అందరికీ ఉపయోగపడే విధంగా ఆర్టికల్స్ ఉన్నాయన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు మాట్లాడుతూ.. జిల్లాలో ఏదో ఒక చోటా దళితుల పై దాడులు కులవ్యక్షకు గురవుతున్నారన్నారు. ఇలాంటివి జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సాలయ్య, కార్యదర్శి పులిజాల అశోక్, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, విష్ణు, రామకృష్ణ, విశ్వనాథం, రవిశంకర్, రాములు, ఆంజనేయులు, బాలస్వామి, మేకల కృష్ణయ్య, జగన్, యూటీఎఫ్ అధ్యక్షుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జి ఎంపీడీవోకు సన్మానం

నవ తెలంగాణ - వంగూరు

మండల ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌కు మండల సర్పంచ్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గతంలో పెద్దకొత్తపల్లిలో విధులు నిర్వహించిన భాస్కర్ వంగూరు మండల ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తానని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్యయాదవ్, బక్కయ్య, ఎల్లాగౌడ్, రాజు, సూర్యనాయక్, లింగయ్య, శంకర్, శ్రీను, లాలూయాదవ్ ఉన్నారు.

బంగారు పతకం సాధించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి

నవతెలంగాణ -అచ్చంపేట రూరల్

గోవా ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్‌షిప్ -2023"లో జరిగిన కరాటే, కిక్ బాక్సింగ్‌లో అచ్చంపేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి అబ్దుల్ అస్లాం బంగారు పతకం సాధించాడు. అతన్ని ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్‌కుమార్, డీన్ తిరుపతయ్య, ఏవో సుబ్రహ్మణ్యం, సిబ్బంది అభినందించారు. పాఠశాల ప్రముఖులు డీజీఎ సుధాకర్, ఆర్ఐ రాఘవేంద్ర, కో-ఆర్డినేటర్ మధు అతడి విజయాన్ని అభినందించారు. విద్యార్థి విజయం సాధించడానికి సహకరించిన మాస్టర్ రాజు, పీఈటీ రవికి కృతజ్ఞతలు తెలిపారు..



కేంద్రమంత్రులకు భూ నిర్వాశితుల వినతి



నవతెలంగాణ- గట్టు

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించిన, జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం, చిన్నోనిపల్లి రిజర్వాయర్ ఐదు గ్రామాల భూ నిర్వాశిత రైతులు మంగళవారం జలశక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్‌శకవత్, కేంద్ర హెూమ్ శాఖమంత్రి నిత్యానందరాయ్, గజేంద్రసింగ్ సెకావత్‌లకు వినతిపత్రం అందజేసి, చిన్నోనిపల్లి, రాష్ట్ర భూనిర్వాశితుల బాధల గురించి వివరించారు. నెట్టెంపాడు ప్యాకేజీ 101కింద నిర్మించిన చిన్నోనిపల్లి రిజర్వాయర్ తెలం గాణకు వ్యతిరేకమైనదని, అలాగే కరెంట్ ద్వారా ఈ నీటిని ఎత్తిపో యడంతో సంవత్సరానికి ఒక కోటి 50 లక్షలు తెలంగాణ ప్రభుత్వానికి నష్టం వాటిల్లు తుందని వెంటనే రిజర్వాయర్ రద్దు చేయాలని తెలిపారు. రైతులకు న్యాయం చేస్తామని, అలాగే రిజర్వాయర్ని రద్దు చేస్తామని, కేంద్రజల శక్తి వనరుల శాఖ మంత్రి భూ నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర భూ నిర్వాశితుల సంఘం అధ్యక్షుడు ఆశప్ప, జిల్లా టీజేఏసీ అధ్యక్షుడు ఆలూరు ప్రకాష్‌గౌడ్, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతులమీదుగా లక్ష్మీ దేవికి చికిత్స నిమిత్తం రూ. 60వేలు చెక్కును.. దౌలున్నకు చికిత్స నిమి త్తం రూ. 60వేలు చెక్కును గోవర్ధన్‌కు, చికిత్స నిమిత్తం రూ. 50వేలు, సత్యమ్మకు చికిత్స నిమిత్తం రూ. 44వేలు చెక్కును.. తిమ్మక్కకు చికిత్సకోసం రూ. 32 వేలు చెక్కును నర్సింహులు, ఆంజనేయులుకు చికిత్సకోసం రూ. 30వేలు చెక్కును, కుర్వ బహద్దూర్‌కు చికిత్సకోసం రూ. 18వేలు చెక్కును, మార్కుకు చికిత్సకోసం రూ. 16వేలు చెక్కును గోవిందమ్మకు చికిత్సకోసం రూ. 11 వేలు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎయస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీలు నజూమున్నీసా బేగం, విజయ్, రాజారెడ్డి, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

క్షుద్ర పూజలు చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ- కోడేరు

మండలంలోని మోడల్ స్కూల్ గేటు ఎదుట క్షుద్రపూజలు చేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వీ.రాజేష్ పేర్కొన్నారు. కాలేజీకి ఇంటర్ గర్ల్స్ హాస్టల్ ఉండడంతో అక్కడ రాత్రి వేళల్లో వాచ్మెన్‌చ, సీసీ పుటేజ్ కెమెరాలు లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటన చోటుచేసుకుందని అన్నారు. గర్ల్స్ హాస్టల్ ఊరికి దూరంగా గట్టుకు దగ్గర ఉండటంతో రాత్రి వేళలో గుర్తుతెలియని కొందరు వ్యక్తులు మద్యం సేవించడానికి కాంపౌండ్ లోపలికి కూడా వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు కేవలం హాస్టల్‌కి సరైన వాచ్మెన్ ప్రొటెక్షన్, సీసీ ఫుటేజ్ , పోలీస్ పెట్రోలింగ్ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వాచ్మెన్ ప్రొటెక్షన్ అందిస్తూ , సీసీ ఫుటేజ్ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి అమ్మాయిలకు భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బీ వెంకటేష్, నరేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కులాంతర వివాహ జంటలకు రూ.2.50లక్షల చెక్కు అందజేత



నవతలంగాణ- ధరూర్

కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. గద్వాలటౌన్ చెందిన నాగలక్ష్మి, అంజికీ ప్రభుత్వం తరఫున ప్రోత్సాహక నగదు రూపంలో రూ. 2. 50 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు ప్రతాప్‌గౌడ్, విజయ్, నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ, పద్మావెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్స్ దౌలు, నాగరాజు, గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవిందు, మండల అధ్యక్షుడు విజయ్, బీఆర్ఎస్ నాయకులు అజయ్, భగీరథ వంశీ, కురుమన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులందజేత

నవతెలంగాణ- గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నరసింహులు, సంగీత, హనుమంతు రెడ్డికి రూ. 60వేలు అందజేశామని చెప్పారు. అదేవిధంగా జయన్న చికిత్స నిమిత్తం రూ. 48వేలు, మహేందర్ 44 వేలు, నర్సింహులు 40 వేలు మాస్టర్ నందకిషోర్ , హేమలత 36 వేలు ఇచ్చామన్నారు. మాస్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి తిమ్మారెడ్డి కు చెక్కులను అందజేశారు.కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక సీఎం కేసీఆర్ కొనియాడారు. ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఆస్పత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్స్,బీఆర్ఎస్ మండలం పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, ఆలూరు రాము శెట్టి, ఆలీ, తిమ్మప్ప, మధు, గోవిందు, నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేడు ధర్నాను విజయవంతం చేయండి



ధరూరు: బుధవారం గద్వాల పాత బస్టాండ్ సర్కిల్‌లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలోని కమిటీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులు అనేక రకాలుగా అన్యాయానికి గురవు తున్నారని సీడ్‌కంపెనీలు, రైతులకు మధ్యఉన్న ఆర్గనైజర్ల తోరైతులు నలిగిపోతున్నారని ఈ విషయంపై బుధవారం గద్వాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాలో జిల్లాలోని రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పరుష రాముడు, మండల కార్యదర్శి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న, జమ్మన్న, గుడిసే శివన్న, సత్యన్న, రామాంజనేయులు, వీరేష్, రమేష్, పైటాల నర్సింహులు, చిన్న ఎల్లప్ప పాల్గొన్నారు.

మన ఊరు - మనబడి పనులు వేగవంతం చేయండి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవ తెలంగాణ -ఊట్కూర్

మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీపీఎస్ ఉర్దూమీడియం పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అలాగే మండల పరిధిలోని నిల్‌గుర్తిలోని ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మనఊరు -మనబడి పనులను వేగిరంచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో చేపడు తున్న మురుగుదొడ్లు, ప్రహరీగోడ, వంటగది పనుల్లో జాప్యాన్ని పంచాయితీ రాజ్‌ఏఈ, డీఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజ్వార్‌లోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో పనులను పదిహేను రోజుల్లో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని టీఎస్ డబ్ల్యూఐడీసీ డీఈకి ఆదేశించారు. అనంతరం పులిమామిడి, పెద్దజెట్రం పాఠశాలలో పనులు నత్తనడకగా సాగుతుందని ఏఈ తెలుప గ్రామ సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నజట్రంలోని ఎంపీయూఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పాఠశాలకు సమయానికి చేరుకోవాలని ఉపాధ్యాయులు సమయానికి చేరుకుంటే విద్యార్థులు కూడా సమయానికి వస్తారన్నారు. పా ఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని, ఎఫ్ ఎల్ఎం తొలిమెట్టులో నైపు ణ్యం ప్రదర్శించేటట్లు చూడాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడుపై అసహనం ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవులు తీసుకొన్న ఉపాధ్యాయులు వివరాలుపై అధికా రులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎంఈవో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు ప్రతిరోజూ ఓ పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీడీవో, డీఈలు రాము, మంగులల్, ఏఈలు శ్రీకాంత్, రఫి, జగత్ చంద్ర పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

నవతెలంగాణ - ధరూర్

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళ వారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఎంఐడీసీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నా అష్టమాలజి రూమ్ నిర్మాణ పనులను పరిశీలించి, పరికరాలు, ఏ సీ అన్నింటిని అమర్చి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆసుపత్రి నుంచి బయటికి వెళ్లే డ్రైనేజీ పైప్ లైన్‌ను చెక్ చేయించాలని సంబంధిత కాంట్రా క్టర్, డీఈలకు ఆదేశించారు. ఓపీ వార్డు, సర్జికల్ వార్డు, డయాలసిస్, ఐసీయూ, చిన్న పిల్లల వార్డులతో పాటు ఆపరేషన్ థియేటర్, మార్చురీ రూమ్, లేబర్ వార్డును పరిశీలించి రికార్డులను తనిఖీచేశారు. చిన్నబాబుకు సం బంధించిన కేసు షీట్ పరిశీలిస్తూ రక్తహీనత ఉన్నం దున ఏమేమి మందులు వాడు తున్నారని డాక్టర్ ప్రదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు సరిగ్గా నిర్వహించాలని అందులో పేషంట్ ఫోన్ నెంబర్ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలి య తిరుగుతూ పరిశుభ్రత పాటించాలన్నారు. రోగుల వెంట వచ్చే వారికి భోజ నాల కోసం షెడ్ ఏర్పాటు చేయాన్నారు. పేషెంట్‌లు ఎంత మంది ఉన్నారు? హెూం విసిట్ ప్లాన్ చేయాలని, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. అందుకు నిబద్ధతతో పనిచేయాలని డాక్టర్‌లను ఆదేశించారు. అన్ని వైద్య సేవలు అందించగలిగేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంత రం ఆడిటోరియం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రూశాలిని, డీఈ రహీం , విజయ భాస్కర్ ఈఈ, లక్ష్మి కాంత్ రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు అండగా షీ టీం పోలీసులు

నవ తెలంగాణ -ఊట్కూర్

విద్యార్థులకు అండగా షీ టీం పోలీసు ఉన్నారని షీ టీం ఇన్చార్జి ఎస్సై సుధా మాధురి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని హైస్కూల్లో షిటీం ఇన్‌చార్జి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులచే విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్‌సెట్టింగ్, సెల్‌ఫోన్ వినియోగంతో ఏర్పడే అనార్థాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే జిల్లా షీటీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 7901022492 లేదా డయల్ 100 కాల్‌చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురిచేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షిటీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులు విద్యార్థి దశలో సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. చాలామంది విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి మేధావులైన వారు ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినులు, షిటీం పోలీసులు, బాల్ రాజ్, లయక్ పాల్గొన్నారు.



జాతరలో పోలీస్ బందోబస్తు ..

నవతలంగాణ - ధరూర్

పౌర్ణమి తరువాత తొలి మంగళవాం జరుగుతున్న జమ్మిచెడు జమ్ములమ్మ జాతర సందర్భంగా ఎస్పీ సృజన జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్పీ ఆలయ చైర్మన్ సతీష్ కుమార్, ఈఓ కవిత స్వాగతం పలికారు. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి బారి సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఎస్పీ పర్యవేక్షించి భక్తుల క్యూ లైన్స్, ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పోలీస్ అధికారులకు తగు సూచనలు చేశారు.

ఎస్పీని కలిసిన ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లు

జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సృజనను ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన కా ర్యదర్శి నర్సింహయ్య శెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు కొంకతి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు నర్సింహా, టౌన్‌ప్రధాన కార్యదర్శి నర్సింహా, హరి, శివ, తిరుమల్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం అనంతరం సీఎం కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలిశారు. వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చేందుకు ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఆమోదం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గ పలు అభివృద్ధి పనులు, పురోగతిపై సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోండి

నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో మంగళవారం తాహసీల్దార్ రామకోటి, ప్రభుత్వం చేపట్టిన ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని మరికల్ తాసిల్దార్ రామకోటి ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఓటర్లు , మండలంలోని గ్రామాల ప్రజలు, యువకులు, మహిళలు ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబర్ కు అనుసంధానం ప్రజలకు అందుబాటులో ఉన్న బీఎల్ఓకు లేదా తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ కార్డు , మొబైల్ నెంబర్ , ఓటర్ ఐడీ కార్డులు, జిరాక్స్ కాపీలు ఇవ్వాలని పత్రిక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

నవ తెలంగాణ -వెల్దండ

అభివృద్ధికి ఆకర్షితులై కల్వకుర్తి బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపూర్‌లో కల్వకుర్తి మున్సిపాల్టీ, చరకొండ మండలపరిధిలోని జూపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు కప్పరి నర్సింహా, యాదగిరి, తిరుపతి, మల్లయ్య,నాగేష్,కిరణ్,చీమర్ల మల్లేష్,శివ కుమార్, శ్రీకాంత్ సాగర్, శివకృష్ణ, మల్లేష్ యాదవ్, అరవింద్,రాము,లక్ష్మికాంత్, జూపల్లి మల్లేష్ ,వంశీ, శివకుమార్, శేఖర్ శ్రీకాంత్, లక్ష్మణ్, రాజ్ కుమార్, దాదాపు వంద మంది గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధి చూసి ఇతర పార్టీల నుండి బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, నారాయణ పూర్ సర్పంచ్ అంజి నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి వడ్డెమోని శివ కుమార్ ,వరికుప్పల రాజశేఖర్,సుమన్ నాయక్, సతీష్, గుజ్జరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

షర్మిల తోనే రాజన్న రాజ్యం సాధ్యం..

నవ తెలంగాణ -వెల్దండ

షర్మిల తోనే రాజన్న రాజ్యం సాధ్యం అవుతుందని వైయస్సార్ టిపి ఇన్చార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జెండాను వైయస్సార్ టిపి ఇన్చార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రాజన్న రాజ్యం షర్మిల తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల మేలు కోసం షర్మిల చేస్తున్న పోరాటంలో భాగస్వామ్యం అవ్వాలని మళ్లీ ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన తీసుకురావడానికి కష్టపడుతున్న షర్మిల కు మద్దతు తెలిపాలని కోరారు. రాకేష్ రెడ్డి,మల్లేష్, రమేష్ , బాలస్వామి , అల్వాల్ , కృష్ణ, జగన్,నరేష్,బలవర్దన్,సాయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ జాతర

కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణంలో మంగళవారం ఈదమ్మ తల్లి జాతర నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ పత్రాల దహనం: పీడీఎస్‌యూ

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగానికి 6.57 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో మంగళవారం పీడీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ.. కేటాయించాలని విద్య అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్రంలోని విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని తక్షణమే బడ్జెట్ను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యువతకు నిరుద్యోగ భృతి, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధుల కేటాయింపుల లాంటి హామీల అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం చాలా దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల2,90,396 కోట్ల బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 6.57 శాతం అంటే 19, 093 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం చాలా అన్యాయమన్నారు. 2014-15 సంవత్సరంలో 10.89 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించిన ప్రభుత్వం నేడు



ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల చేతిలో కీలుబొమ్మగా మా రిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించకుండా విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని 12శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తే పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి నిధులు తగ్గించడం కేసీఆర్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచనలు ప్రకారం రాష్ట్ర బడ్జెట్ 30శాతం నిధులు కేంద్ర బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలని చేసిన సూచనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం చాలా సిగ్గుచేటు అని విద్యారంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ అధ్యక్షుడు మారుతి, నాయకులు కృష్ణ, నరసింహ, మహేష్, ఆంజనేయులు, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆస్పత్రిలో రికార్డుల పరిశీలన

నవ తెలంగాణ -ఊట్కూర్

మండలంలోని పశువుల ఆస్పత్రిని జిల్లా పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి శ్రీనివాస్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశువుల ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పశువుల మండల వైద్యఅధికారి మహదేవ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ధరూర్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ 2023 నూతన సంవత్సర డైరీ ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెసేజ్ వస్తలేదు కెవిపిఎస్ ముద్రించిన డైరీలో దళితులకు సంబంధించిన చట్టాలు జీవో లు ఆర్టికల్స్ పొందుపరచడం ద్వారా దళితులకు అవగాహన కల్పించడం కోసం ఉపయోగపడుతుందని నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మేన్ కేశవులు సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి కెవిపిస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న కార్యదర్శి రాజు రాష్ట్ర కమిటి సభ్యులు పరంజ్యోతి నాయకులు ఆంజనేయులు కరెప్ప సవరన్న విజయ్ వెంకటస్వామి మహేష్ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితికి మద్దతు

నవతలంగాణ- ధరూర్

గద్వాల పట్టణం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌ను మండలంలోని మన్నాపురం గ్రామస్తులు కలిసి పూర్తి మద్దతు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల ప్రజలకు అండగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వివిధ సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా బహుజనుల కోసం ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ ప్రజలను చైతన్యం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మన్నాపురం గ్రామస్తులు మౌలాలీ, శ్రీకాంత్, సవారీ , ఊరబాయి రాముడు, హనుమంతు, బోయ ఆంజనేయులు, బి. గోవిందు, భీముడు, వకీల్ గోవిందు, బొజ్జన్న, డబ్బ సవారన్న, చిన్న దర్వేశ్లి, పెద్ద మల్దకల్, బజారన్న, చిన్న మల్దకల్, బి.నర్సింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



నవతలంగాణ- ధరూర్

మండలంలోని జాంపల్లిగ్రామంలో మంగళవారం రూ. 22లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యేకి, జెడ్పీటీసీ, సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగుబలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ధిపొందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించుకొని ప్రతి గ్రామంలోని పేదల వివాహ శుభకార్యాలు చేసుకోవాడనికి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ నజూమున్నీసాబేగం, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ దౌలున్న, భగీరథ వంశీ, కురుమన్న ఆపాల్గొన్నారు.

అక్కమాదేవి ఆలయానికి సోలార్ లైట్ల వితరణ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నల్లమల లో వెలసిన శ్రీ అక్కమా దేవి ఆలయానికి రూ. 10 వేలు విలువ గల సోలార్ లైట్లను ఆలయ నిర్వాహకులు గురువయ్యకి అందజేసినట్లు మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పారసాని రమాకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీడీ ఫౌండేషన్ చైర్మన్ చింతల భాస్కర్, మల్లికార్జున్, పోతుల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ

నవ తెలంగాణ- మరికల్

మండలంలోని కుర్వగేరి శివాలయ ఆవరణలో మంగళవారం జగదీశ్ గురుస్వామి ఆధ్వర్యంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున మల్లన్న స్వామికి శరణు ఘోషలతో, అభిషేక , పడిపూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు శరణుఘోషలతో, పల్లకీసేవ, కలిస్తే చెంబు, శివ స్వాములు, భక్తి పాటలతో, భజన కార్యక్రమాలు మల్లన్న ఆవును ఊరేగింపుగా వీధుల గుండా మల్లన్న స్వామివారిని ఊరేగించారు. శివస్వాములు పాత కురువ గేరి భ్రమరాంబికా మల్లికార్జున దేవాలయం ఆవరణలో మల్లన్న మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, పడిపూజ, అభిషేక పూజ, కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నదానం నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి శివ స్వాములు , బజరంగ్ దళ్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, యువక మండలి సభ్యులు , మల్లికార్జున , యువజన సఘం సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల శివ స్వాములు, మహిళలు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి

నవ తెలంగాణ - మరికల్

పంచాయతీ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామం పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వాలని, ప్రస్తుత అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాష్ట్రవ్యాప్తంగా 12741 గ్రామ పంచాయతీలో పనిచేసే 50000 మంది కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రతి నెల 5తేదీలోపు జీతాలు చెల్లించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి పీ. రామాంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా నాయకులు, జి బాలయ్య, ఎస్ బాలయ్య, రఘుమూర్తి, సరోజ ,లక్ష్మణ్ ,లక్ష్మి, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గోకారం ముదిరాజ్ సంఘం ఎన్నిక..

నవ తెలంగాణ- వెల్దండ

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని గోకారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఉమ్మడి మండల అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం గోకారం గ్రామ అధ్యక్షులుగా జమ్ముల నాగేష్, ఉపాధ్యక్షులుగా జమ్మల శ్రీను,ప్రధాన కార్యదర్శిగా జమ్ముల రామకృష్ణ సహాయ కార్యదర్శిగా మోర రామకృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘం కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలరాజ్ దేవేందర్ శ్రీశైలం సత్యం తదితరులు పాల్గొన్నారు.